76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless

రాజధాని వార్తలు దినపత్రిక విజయవాడలో పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, ఎడ్వర్టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

అమరావతి సంపుటి : 4 సంచిక 1, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 24 - ఆదివారం 30 సెప్టెంబర్, 2018

## పాఠక మహాశయులకు నమస్సుమాంజలి

'రాజధాని వార్తలు' ప్రారంభించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఇంతవరకు సహాయ సహకారాలందించిన పాఠక మహాశయులకు నమస్సుమాంజలి ఘటిస్తున్నాం. నిఖార్సైయిన జర్నలిజం అందించి, ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా, తెలుగు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి అహరహం కృషిచేస్తూనే ఉన్నాం. అయితే రాజధాని ప్రాంతంగా ప్రకటించిన అమరావతిలో మౌలిక సదుపాయాలు ఇప్పటికీ లేవు. అందునా పత్రికలకు సంబంధించి ఎటువంటి ప్రోత్సాహాలు శూన్యం. అయినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధి, మార్పులను ఎప్పటికప్పుడు పాఠకుల ముందు ఉంచుతున్నాం. పరిపాలనా తీరును ప్రజల పక్షంగా చర్చిస్తున్నాం. వార్తా పత్రిక అంటేనే ప్రతిరోజు చరిత్రను నమోదు చేయడమే.. దాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నామని చెప్పకోవడానికి గర్వపడుతున్నాం. పత్రిక ప్రారంభించగానే ఏ పార్టీ.. ఏవర్గం.. అని ప్రజల మనస్సుల్లో పాతుకుపోయిన ప్రశ్నల్ని మాముందుంచినప్పుడు మేము ఉత్తమ జర్నలిజాన్ని మాత్రమే అందిస్తాం.. ఎటువంటి పక్షపాతం, కొమ్ముకాసే పత్రిక కాదని సగర్వంగా ప్రకటిస్తున్నాం. అన్ని పత్రికలకు మాదిరిగానే ఇక్కడకూడా అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యమైన సమస్య రిపోర్టర్లు, సబ్‌ఎడిటర్లు, లేఅవుట్ మేకర్లు ఇక్కడకు రావడం ఇబ్బందులతో కూడిన వ్యవహారం. అయినప్పటికీ రాజధాని ప్రాంతంలోనే పత్రికను నడపాలనే ధృడ దీక్షతో ఇక్కడివారికే ఆయా రంగాల్లో శిక్షణనిచ్చి పత్రికను ప్రచురిస్తున్నాం. ప్రతి వారం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై సమీక్షలను ప్రజల ముందుంచుతున్నాం... మీపత్రిక పెద్దపత్రికలతోపాటు అన్ని అంశాలను ప్రచురిస్తుందని, నిష్పక్షపాతంగా ప్రచురిస్తున్న సమీక్షలు బాగుంటున్నాయని మెచ్చుకుంటున్న పాఠకులకు మా అభినందనలు తెలుపుకుంటున్నాం. కార్పొరేట్ పత్రికలు వేళ్లూడుకొన్న ఈరోజుల్లో చిన్నపత్రికలు మనగలగడం అత్యంత కష్టం. దీనికి ప్రజల , సంస్థల సహాయసహకారాలు ఎంతో అవసరం. రాజధానిలో నెలకొల్పిన ఈ పత్రికను తమదిగా భావించి చరిత్రను నమోదు చేసే ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులై ఈ ప్రాంత అభివృద్ధికోసం పాటుపడాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తూ...

మీ

హుస్సేన్ ఖాన్



వణికిస్తున్న వీధి కుక్కలు

వివరాలు2లో...




మమ్మీ ఐ లవ్ యూ...

వివరాలు3లో...




బ్యాంకుల దివాళాతో ముంచుకొస్తున్న ముప్పు

వివరాలు4లో...



వినాయక విగ్రహాల్లో చేపల ఆహారం

వివరాలు4లో...




### నిమ్రా ఆసుపత్రికి
## రోడ్డు నిర్మించండి

**అధికారులకు స్థానికుల విజ్ఞప్తి**

**రాజధాని వార్తలు, విజయవాడ :** అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నిమ్రా ఆసుపత్రికి చేరుకునేందుకు రోగులు నానా అవస్తలు పడుతున్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పన బాగున్నప్పటికీ చేరుకునేందుకు రహదారి సరిగా లేదని స్థానికులు వాపోతున్నారు. కొద్దిపాటి వర్షానికే రోడ్డంతా బురదమయంగా మారడంతోపాటు నీళ్లు నిల్వఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. నిమ్రా యాజమాన్యం, పంచాయతీ అధికారులు తక్షణమే దీనిపై స్పందించి మంచి రోడ్డును నిర్మించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



## 'ఆదరణ' అభాసుపాలు

**రాజధాని వార్తలు, అమరావతి :** వెనుకబడిన తరగతుల వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా వృత్తిదారులకు ఆదరణ పథకంలో పనిముట్లు అందించాలని సంకల్పించారు. ఈ పథకానికి బీసీ వర్గాల నుంచి ఆన్‌లైన్ ప్రక్రియలో దరఖాస్తుల వెల్లువ కొనసాగింది. 2.50 లక్షల మంది లబ్ధిదారులకు మాత్రమే ఆయా పనిముట్లు అందచేస్తామని సర్కారు ప్రకటించినప్పటికీ 5,09,110 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రస్తుతం 231,538 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే అదరణ పథకంలో రూ.10 వేలు, రూ.20 వేలు, 30 వేలు ఇలా పలు విభాగాల వారీగా ధరలను నిర్ణయించి లబ్ధిదారులకు వారికి కావాల్సిన విధంగా ఎంపిక చేసుకోవచ్చని ప్రకటిస్తూ, ఎంపిక చేసుకున్న ధరలో పది శాతం లబ్ధిదారులు చెల్లించాలని నిబంధన విధించింది. ప్రతి జిల్లాలోని మండల పరిషత్ కార్యాలయాల్లో ఎండిఓ ఆధ్వర్యాన దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయా వృత్తులు వారు ఎంత ధరలో పనిముట్లు కోరుకుంటున్నారో రిజిస్టర్‌లో నమోదు చేసుకున్నారు. అధిక శాతం మంది రూ. 30 వేల రూపాయలు ఖరీదు చేసే వస్తువులను ఎంపిక చేసుకున్నారు. లబ్ధి దారుడి వాటాగా చెల్లించాల్సిన మొత్తం ఆయా జిల్లాలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం చిరునామాతో డీడీ తీసి మండల కార్యాలయంలో లేదా పంచాయతీ కార్యాలయంలో అందచేయాలని సూచించారు. దీంతో వస్తువు ఎంపిక చేసుకుందామని కంప్యూటర్ ముందుకు వెళ్లిన వారికి ఊహించని పరిణామాలు ఎదుర్యయాయి. వారు ఎంపిక చేసుకున్న ధరలో వస్తువు కాకుండా తక్కువ ధరలో వసతులు

- మిగతా 2 లో

## ఫార్మసిస్టును నేను



(ఈనెల 25న ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా)


మందుల తయారీలో
నైపుణ్య నాకుంది..
ఫిజీషియన్‌తోపాటు
రోగులును పర్యవేక్షిస్తుంటాను.
రోగులలకు కౌన్సెలింగ్ ఇస్తుంటాను..
ప్రజారోగ్యానికి బాధ్యతగా కాపాలా కాస్తుంటాను...
మందుల, వాటి గుణాల గురించి బాగా తెలుసు
మందులు తయారీ, రోగులకు అందించడం నా విధి
ఔషధ తయారీలో మార్పులను, నూతన పోకడలను
ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తుంటా..
ఔషద గుణగణాలను, స్వభావాలను ఇట్టే పసిగట్టగలను
డాక్టరుకు, రోగికి మధ్య వారధిగా ఉంటాను
రోగిపై మందుల ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తాను..
మందులు సరిగా వాడుతున్నారా లేదా అని చెక్ చేస్తుంటాను..
ప్రజారోగ్యమే ధ్యేయంగా పనిచేస్తుంటాను..
రోగికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా..
చట్టాలను గౌరవిస్తూ, ఫార్మసీ విధులు నిర్వహిస్తా
ఇది నాకెంతో గర్వకారణం
ఫార్మసిస్టులందరూ ఆరోగ్య రంగానికి వెన్నెముకలా నిలుస్తారు
ఫార్మసి కౌన్సిల్‌లో నమోదు చేయించుకున్న
ఫార్మసిస్టులకు మాత్రమే ఔషదాల నిర్వహణ,
పంపిణీ చేసే అధికారం ఉంది..
ఫార్మసి చట్టం 42 సెక్షన్ ప్రకారం కౌన్సిల్‌లో రిజిస్టర్
చేయించుకున్న వారు మాత్రమే
ఔషద తయారీ, పంపిణీకి అర్హులు
మరెవరైనా ఆపని నిర్వహిస్తే చట్ట ప్రకారం శిక్షార్హులు
మేము భారత ఆరోగ్యరంగంలో కీలక పాత్ర పోషిస్తాం..
ఆరోగ్యం రంగంపై అనురక్తితో ప్రభుత్వ
విధివిధానాల రూపకల్పనలో ముందుంటాం..
వనరులను కాపాడటం మా ధ్యేయం..
జీవితాంతం నేర్చుకుంటూనే ఉంటాం..
మేమొక ఉపాధ్యాయులుగా, నాయకుడిగా,
పరిశోధనా విద్యార్థిగా విజయబావుటా ఎగరేస్తాం...


### ఈవారం రాజధాని

- వచ్చేవారంమే డీఎస్సీ ఉత్తర్వులు 9,275 పోస్టులు భర్తీ మంత్రి గంటా వెల్లడి
- అమరావతి కోసం నవంబరులో సీఆర్‌డీఏ రీటైల్‌బాండ్లు రూ.500 కోట్లు సమీకరణే లక్ష్యం
- శరవేగంగా హిల్ సిటీ జక్కంపూడి ఎకనామిక్ టౌన్‌షిప్ నిర్మాణం
- విజయవాడ నగరంలో ఎస్.టి.పి.ఐ టవర్ రెడీ+అంకుర సంస్థలకు స్పేస్ తో పాటు మౌలిక సదుపాయాలు ఇవ్వనుంది.
- అమరావతిలో 300 కోట్లతో నిఫ్ట్ స్థలాన్ని పరిశీలించిన సంస్థ డైరెక్టర్ శివలింగం

### పంటలకు తెగుళ్లు
## రైతు గుండె గుబులు

**వేరుశనగకు ఆకుముడత, పత్తిపంటకు గులాబీ, మొక్కజొన్నకు కత్తెర పురుగులు**





**రాజధాని వార్తలు, అమరావతి :** ఖరీఫ్ పంటలకు తెగుళ్ల బెడద తీవ్రమైంది. వాతావరణ మార్పుల కారణంగా వేరుశనగ, వరి, పత్తి మొక్కజొన్న పంటలకు తెగులు ఆశిస్తోంది. దీంతో రైతాంగం బెంబేలెత్తిపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు లక్ష్యం 39. 53లక్షల హెక్టార్లలో కాగా ఇప్పటివరకు 33.29లక్షల హెక్టార్లలో నాట్లు వేశారు. మిగిలిన విస్తీర్ణంలో నాట్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు లక్ష హెక్టార్ల పంటలకు తెగులు ఆశించింది. కర్నూలు, అనంతపురం, విజయనగరం జిల్లాల్లోని 48, 850 హెక్టార్లలో ఒక్క వేరుశనగపైనే తెగుళ్లు దాడి చేశాయి. వీటితో పాటు ఆకుముడత తెగులు, ఆకుమచ్చ, గొంగళిపురుగు, ఎర్ర తెగుళ్లు ఉన్నాయి. దీంతో వేరుశనగ మొక్కలు ఎండిపోతున్నాయి. కృష్ణా, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో 31 వేల హెక్టార్ల వరిపంటకు తెగుళ్లు సోకాయి. ప్రధానంగా ఆకుముడత తెగులు, కాండం తొలుచు పురుగు, ఫంగస్ వంటి తెగుళ్లు కనిపిస్తున్నాయి. వరి దుబ్బులు కీలకదశలో ఉన్నాయి. కొనిచోట్ల దుబ్బులు కట్టే దశలో ఉండగా మరికొన్ని చోట్ల వరి కంకులు వేసే దశలో ఉంది. ఇలాంటి దశలలో తెగుళ్లు సోకితే పంటలు ఎండిపోతాయి. ఆకుముడత తెగులు వలన ఆకులు ముడతలు పడి జీవం లేకుండా పోతుంది. ఆకుమచ్చ తెగులు వలన ఆకులు మచ్చలతో ఎండి పోతాయి. ఈ నేపథ్యంలో ఎకారానికి ఐదు బస్తాల వరకు దిగుబడి పడిపోతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తిపంటపై గులాబీరంగు పురుగు కనిపిస్తోంది. ఇప్పటివరకు ఏడువేల హెక్టార్ల పంటకు గులాబీ రంగు పురుగు సోకింది. ప్రధానంగా కృష్ణా, గుంటూరు,

- మిగతా 2 లో

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


**నవరత్నాలపై అవగాహన కల్పిస్తున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి**



**నెల్లూరు, కోవూరు:** టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీ విజయానికి బూత్ కమిటీ కన్వీనర్లు క ృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కోవూరు పంచాయతీలోని 140 నుంచి 145 వరకు

- మిగతా 2 లో

## 25 నుంచి 'పశ్చిమ'లో పవన్ యాత్ర



**అమరావతి:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఈ నెల 25న పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తారని ఆ పార్టీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో పవన్‌కల్యాణ్ పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారని పేర్కొన్నారు. కాగా, ఈ నెల 23న రొట్టెల పండుగలో పాల్గొనేందుకు పవన్‌కల్యాణ్ నెల్లూరులో పర్యటిస్తారని ప్రకటనలో తెలిపారు.



# వణికిస్తున్న వీధి కుక్కలు

**(సెప్టెంబరు 28న యాంటీరాబీస్ దినోత్సవం సందర్భంగా)**

భారత దేశంలో ప్రతీ నగరంలో వీధి కుక్కల సమస్య ఉంది.వీధి కుక్కల నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కానీ ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదు. దేశంలో సుమారు 30లక్షల వీధి కుక్కలు ఉన్నట్లు ఒక అంచనా.

చాలామంది కుక్కలకు ఆహారం వేసి పెంచి పోషించడం వాటి సంఖ్య పెరగడానికి దోహదపడుతోంది. దేశవ్యాప్తంగా ఏటా 15లక్షల మంది కుక్కకాటుకు గురవుతున్నట్లు అంచనా.అంతేకాదు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ రికార్డుల ప్రకారం దేశంలో రేబిస్ వ్యాధితో ఏటా 20వేల మంది చనిపోతున్నారు. ఇది ప్రపంచం మొత్తం మీద సంభవిస్తున్న రేబిస్ మరణాల్లో మూడోవంతు. రాత్రి సమయంలో వీధుల్లోకి వెళ్తే ఎక్కడపడితే అక్కడ కుక్కల అరుపులు వినిపిస్తాయి. అవి ఎప్పుడు ఎలా దాడి చేస్తాయో ఊహించలేం.ఈ సమస్యను పరిష్కరించడం చాలా కష్టం. ఎందుకంటే కుక్కలను చంపడం నేరం. అలా అని వీటికి వాక్సిన్ వేయించే ప్రయత్నం కూడా పూర్తిగా ఫలించడం లేదు.వీధి కుక్కల సమస్యకు పరిష్కారం లభించే వరకు దేశంలోని ప్రధాన నగరాలు,పట్టణాలు, పల్లెల్లో ఈ



ప్రమాదంలో ఉన్నట్లే.

నాలుగువేల ఏళ్ల చరిత్రగల రాబీస్ వ్యాధి గురించి అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది సెప్టెంబరు 28న ప్రపంచ రాబీస్ దినోత్సవం జరిపి 2030 నాటికి ఈ వ్యాధిని అంతం చేసేందుక కృషి చేస్తున్నారు.పిచ్చి కుక్కలు కరిచినప్పుడు నోటిలోని లాలాజలంతో మూడు నుంచి ఎనిమిది వారాల్లో ఈ వ్యాధి లక్షణాలు బహిర్గతమవుతాయి.ఒక్కోసారి 10 రోజుల్లోనే వ్యాధి ముదరవచ్చు. కుక్కకాలి గోర్లు శరీరానికి గాయాలు చేసినప్పుడు , లేదంటే శరీరంపై ఉన్న పుళ్లను కుక్కలు నాకినప్పుడు ఈ వ్యాధి సోకుతుంది. కుక్కలతోపాటు నక్కలు, పిల్లులు, ముంగిస, గబ్బిలాల ద్వారా ఈ వ్యాధి విజృంభిస్తుంది. కుక్క లాలాజలంలోని రాబీస్ వైరస్ రక్తం ద్వారా మెదడులోకి ప్రవేశించడంతో ఈ వ్యాధికి గురవుతారు. గొంతుకండరాలతో సహా అన్ని కండరాలు దెబ్బతిని, మింగడం, మాట్లాడటం వంటివి కష్టమవుతాయి. రాబీస్‌ను వ్యాప్తిచేసే కుక్కలు చాలా ఉద్రిక్తంగా ఉంటాయి. లేదంటే పిచ్చిగా ప్రవర్తిస్తాయి.

**వ్యాధి లక్షణాలు**

తలనొప్పి, ఆదుర్దా, దగ్గు,వికారం,వాంతులు ,జ్వరం ఉంటుంది. కేంద్ర నాడీమండల వ్యవస్థ దెబ్బతిని, తాగడం,తినడం కష్టంగా మారుతుంది. ఆపై కోమాలోకి వెళతారు.

**ప్రథమ చికిత్స**

కుక్కకరిచిన వెంటనే సబ్బుతో అనేక సార్లు కడగాలి. గాయంపై ఐస్ గడ్డ ఉంచాలి. అయితే గాయంపై బ్యాండేజ్ లేదా కట్లు వేయరాదు. దీంతో వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువవుతాయి. ప్రథమ చికిత్స అనంతర డాక్టరు దగ్గరికి వెళ్లాలి. అవసరం మేరకు ఆయన యాంటీ రాబీస్ వ్యాక్సిన్ ఇస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మందు అందుబాటులో ఉంటుంది.గతంలో 14 ఇంజెక్షన్లు బొడ్డు చుట్టూ ఇచ్చేవారు.ప్రస్తుతం మామూలు ఇంజెక్షన్లనే ఇస్తున్నారు. అయితే చికిత్స సమయంలో మత్తు మందులు, స్టిరాయిడ్లు, మలేరియా మందులు తీసుకోరాదు. ఇంట్లో పెంపుడు కుక్కకరచినా అశ్రద్ధ చేయకూడదు. వాటికి సకాలంలో టీకాలు వేయించాలి. కుక్కలు ఉన్న వీధుల్లోకి పిల్లలను పంపకపోవడమే మంచిది. వీధుల్లో కుక్కలు సంచారం ఎక్కువైనప్పుడు మున్సిపల్ అధికారులకు తెలపాలి. కుక్కల నియంత్రణ కోసం బ్లూక్రాస్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు కుటుంబ నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియతో వాటి పునరుత్పత్తి సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు.

---

## రాజధాని వార్తలు కలం

## కులోన్మాద హత్యలు

పట్టపగలు, అందరూ చూస్తుండగానే కులోన్మాద హత్యలు జరగడంపై దేశం నివ్వెర పడుతోంది. అంతేకాదు ప్రపంచదేశాల ముందు మన సమాజం తలవంపులకు గురవుతోంది. ఈ కులోన్మాద హత్యలను పరువు హత్యలుగా పేర్కొని వాటి క్రూరత్వ స్థాయిని తక్కువ చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలి. ఎందుకంటే పరువు, ప్రతిష్టలు ఉన్నవారెవరైనా సాటి మనుష్యులను కిరాతకంగా హతమార్చుతారా ? ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేస్తూ.. హత్యలు చేయడంలో పరువు ఎక్కడ ఉంది ?ఈ హత్యల వెనుకు భూసామ్య మనస్థత్వం, రాక్షసత్వం ఉందని అత్యున్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టింది. అయినా కులోన్మాదులకు చీమకుట్టినట్లు కూడా లేదు.

2014 నుంచి 2016 మధ్య దేశంలో 356 మంది కులోన్మాద హత్యలకు గురయ్యారని సాక్షాత్తూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం వెల్లడించారు. ఈనెల 14న గర్భిణి అయిన భార్య అమృతవర్షిణిని తల్లితోసహా ఆసుపత్రికి తీసుకువెళ్లి ,పరీక్షలు నిర్వహించి ఇంటికి తీసుకు వస్తుంటే కిరాయి హంతకుడు వెనుగ్గా వచ్చి కత్తితో మెడపై వేటు వేయడంతో పడిపోగా, మరో వేటుతో అక్కడికక్కడే మృతి చెందాడు పెరుమాళ్ల ప్రణయ్.. వైశ్య కుటుంబానికి చెందిన అమృతి వర్షిణిని పెళ్లి చేసుకోవడమే ప్రణయ్ చేసిన నేరం. ఇంజనీరింగ్ చదివిన అతను ఈ ఏడాది ప్రారంభంలో అమృతను ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరూ కలసి ప్రణయ్ తల్లిదండ్రులతోనే ఉంటున్నారు. అమృత తండ్రి మారుతీరావు నుంచి ప్రాణ హాని ఉందని పోలీసు కేసు నమోదు అయ్యింది. అంతకుముందే నాలుగైదు సార్లు ప్రణయ్‌పై హత్యాప్రయత్నం చేసినా కుదరలేదు. ప్రణయ్ ఎస్సీకులం వాడు కావడంతో గర్భవిచ్ఛిత్తి చేయించుకోవాలని చాలాసార్లు అమృత తల్లిదండ్రులు కోరారని, డాక్టర్లపై ఒత్తిడి తెచ్చారని తెలుస్తోంది. ఆరోజు కూడా డాక్టరు వద్దకు వచ్చినప్పుడు ఆయనకు ఫోను రావడం వారు ఇంకా రాలేదని చెప్పడం, వెంటనే అమృతకు వాళ్లనాన్న ఫోన్ చేయడం బట్టి మారుతీరావు వారిపై ఎంత ఒత్తిడి తెచ్చాడో అర్థమవుతోంది. వాస్తవానికి మారుతీరావు సినిమాలో విలన్‌లా అల్లుడిని చంపి, కూతురును కిడ్నాప్ చేసి తీసుకురావాల్సిందిగా హంతకులకు ఆదేశించినట్లు తెలుస్తోంది. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడలో ఈ ఘటనను ప్రజలు మరువక ముందే హైదరాబాద్ నడిబొడ్డున బుధవారం(19న) తక్కువ కులం వ్యక్తిని పెళ్లి చేసుకుందని నడిరోడ్డుపై కత్తితో వీరంగమాడి అల్లుడు సందీప్‌ను కత్తి వేటుకు గురిచేసి, కూతురు సంధ్యను విచక్షణా రహితంగా నరికిన తండ్రి మనోహరాచారిని పోలీసులు అరెస్టు చేశారు.

అమృత తండ్రి మారుతీరావు సామాన్య కిరోసిన్ వ్యాపారి, ఆపై రాజకీయ నేతలతో చేతులు కలిపి,పదవీవిరమణ పొందిన ఎమ్మార్వో సాయంతో ప్రభుత్వ భూములకు తన పేరుతో పట్టాలు పుట్టించి, భూకబ్జాలకు పాల్పడి, ఆపై వడ్డీలకిచ్చి రూ.100 కోట్ల ఆస్తిపరుడయ్యాడని వార్తలు వెలువడ్డాయి. అతని సోదరుడు కొద్దికాలం క్రితం వరకు స్కూటర్ మీదే తిరిగే వాడంటున్నారు. అమృత చెప్పిందాన్ని బట్టి బాబాయ్ కొడుకు 8వ క్లాసునుంచే ఫోర్న్ వీడియోలు చూస్తున్నాడని దీనిపై పిన్నికి చెబితే ఆమె వెనకేసుకొచ్చిందని అమృత చెప్పింది. దీన్నిబట్టి చూస్తే అక్రమ సంపాదన తప్ప ఆ కుంటుంబంలో అతనికి నీతినియామాల ఊసేలేదు. మనుష్యుల విలువ, మంచితనం గొప్పతనం అసలే తెలియదు. అక్రమ సంపాదనతో కళ్లు నెత్తికెక్కిన వ్యక్తులుగా మారుతీరావు, సోదరుడి కుటుంబాలను గుర్తించవచ్చు. మనోహరాచారి విషయానికి వస్తే అతనో తాగుబోతు..పోలీసులు అతన్ని అరెస్టు చేసే సమయానికి ఒంటిపై సృహలేని స్థితిలో ఉన్నాడని పోలీసులే చెబుతున్నారు.

ఇలాంటి తల్లిదండ్రులకు మంచి వ్యక్తుల విలువ తెలియక పోవడంలో ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. " అంకుల్ మీరు ఆలోచించినట్లు నాకు ఏ చెడ్డ లక్షణాలు లేవు.. నేను మీ కూతుర్ని బాగా చూసుకుంటా.. చదువుకోని వాడికి, తాగుబోతులకు పిల్లను ఇవ్వకూడదని నేను చెబుతా' అంటూ ప్రణయ్ తన డైరీలో రాసుకున్నాడు. మారుతీరావు జీవిత కాలంలో ఎప్పుడైనా ఈ విషయంలో పశ్చాత్తాప పడే రోజు వస్తుందా? పిల్లలను వస్తువుల్లా కాకుండా వారి ఆలోచనలకు విలువ ఇచ్చి, వారి ఆకాంక్షలకు చేయూత నిచ్చే వారిగా తల్లిదండ్రులు నిలవాలి.

ఏది ఏమైనా ప్రేమించలేదని పైశాచిక ప్రైమికుడు, ప్రేమించిందని తల్లిదండ్రులు హత్యలు చేస్తుంటే ఈ దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించడం ద్వారా కులోన్మాదానికి అడ్డుకట్ట వేయాలి.

---

## నెంబర్‌వన్ స్మార్ట్‌సిటీగా తిరుపతిని మారుస్తాం: చంద్రబాబు



**తిరుపతి :** తిరుపతిని నెంబర్‌వన్ స్మార్ట్‌సిటీగా మార్చేందుకు క ృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం తిరుపతిలో పర్యటించిన సీఎం నగరవనం, డిజిటల్ డోర్ నెంబర్ల వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ డిజిటల్ డోర్ నెంబర్ల వ్యవస్థతో ఎన్నో ప్రయోజనాలున్నాయని, ప్రభుత్వ సేవలు ఏ సమయానికి అందుతున్నాయో తెలుసుకోవచ్చని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ సేవలన్నీ సమయం ప్రకారం అందించేందుకే డిజిటల్ డోర్ నెంబర్ల వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచే నగరవనం తిరుపతిలో ఏర్పాటు చేశామన్నారు. కపిలతీర్థం నుంచి అలిపిరి వరకు నందనవనం ఉంటుందని సీఎం తెలిపారు. తిరుపతి నగరం అత్యంత అవాసయోగ్యమైనదిగా మారాలన్నారు. తిరుపతిని ఎడ్యుకేషన్, మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని తిరుపతిలో అమలు చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరును ఇండస్ట్రియల్ హబ్‌గా తయారుచేస్తామన్నారు. అనేక జాతీయరహదారులతో తిరుపతిని అనుసంధానం చేస్తామన్నారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఈ ఏడాది 5లక్షల మంది రైతులు ప్రక ృతి సేద్యం చేస్తున్నారని బాబు వెల్లడించారు. ప్రకృతి సేద్యం వల్ల ఆరోగ్యంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి యువనేస్తం ప్రపంచానికే ఆదర్శమని పేర్కొన్నారు. నిరుద్యోగులకు, యువతకు అండగా ఉండాలన్నదే తమ లక్ష్యమని, పేదల సొంతింటి కలను నెరవేర్చుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

---

## 'ఆదరణ' అభాసుపాలు

**(మొదటిపేజీ తరువాయి)**

మాత్రమే ఎంపిక చేసుకోగలరు అనే సమాచారం కనబడటంతో లబ్ధిదారులకు షాక్ కొట్టినట్లయింది. లబ్దిదారులు రూ. 30 వేలు ధర కలిగిన వస్తువు కావాలని అప్షన్ ఇస్తే ఎంపిక చేసుకునే చోట అది రూ.10 వేలుగా కనిపించటం, వస్తువు కూడా మారిపోవడం వారిని మరింత కలవరానికి గురి చేసింది. ఇదే విషయంపై టోల్ ఫ్రీ నెంబర్ లో ప్రయత్నిద్దామనుకున్నా పథకంపై అంతంత మాత్రం అవగాహన కలిగిన వారే ఉండటంతో లబ్ధిదారుల గోడు వినేవారు కరువయ్యారు. దీనిపై స్పందించిన అధికారులు కంటి తడువు చర్యగా ఎంపిక చేసుకున్న వస్తువు రాని అభ్యర్థులు చేంజ్ ఆఫ్ ఐటమ్ అనే దరఖాస్తు పెట్టుకోవాలని సూచిస్తూ, రూ.20 వేలు లోపు వస్తువుకు మాత్రమే ఈ సౌకర్యం ఉంటుందని స్పష్టం చేశారు. దీంతో ఈ మాత్రం పథకం పెట్టకపోతే ఏమైందంటూ పలువురు లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో డీడీలు తీసిన అధికారులు వస్తువు కోసం ఎదురు చూడటం గమనార్హం.

**ఆగస్టు 15 నుంచి వాయిదాలు...**

ఆగస్టు 15న ఆదరణ పథకం లబ్ధిదారులకు వస్తువులు అందచేయాలని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆ సమయానికి అర్హులైన వారి ఎంపిక పూర్తి కాకపోవటం, ఇతర ఇబ్బందులు ఉండటంతో సెప్టెంబర్ 15కు మార్చారు. ఇదే సమయంలో టెండర్లు వేసిన వారు వస్తువుల ధరల విషయంలో స్పష్టత పాటించలేదని ఆరోపణలు రావడంతో మరోసారి వాయిదా వేశారు. మరో వైపు దరఖాస్తు చేసుకున్న వారిలో సగం మందికి మాత్రమే ఇచ్చేందుకు రంగం సిద్ధం చేయటంతో ప్రభుత్వం విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇలా జరగడంపై మంత్రులే అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, ఇంకెన్నాళ్లీ ఎదురు చూపులంటూ లబ్దిదారుల అసహనం ప్రదర్శిస్తున్నారు.

---

## రైతు గుండె గుబులు

**(మొదటిపేజీ తరువాయి)**


ప్రకాశం, కర్నూలు, అనంతపురం, విజయనరగం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ పురుగు జాడ అధికంగా ఉంది. గులాబీ రంగు పరుగు సోకితే పత్తి కాయలు కుళ్లిపోయి దిగుబడి గణనీయంగా పడిపోతుంది. గతేడాది కూడా గులాబీరంగు పురుగుతో ఎకరానికి రూ.25వేల నుంచి రూ.40 వేల వరకు రైతులు నష్టపోయారు. దీంతో రైతుల కంటి మీద కునుకు ఉండటం లేదు. 1,631 హెక్టార్లలో ఉన్న మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు, కాండం తొలుచు పురుగు, శిలీంధ్రపురుగు సోకాయి. దీంతో మొక్కజొన్న పంటల నష్టం తప్పడం లేదు. కత్తెర పురుగు సోకిన పంటలు పూర్తిగా కంకులు వేయకుండా ఎండి పోతున్నాయి. కర్నూలు, విజయనగరం, అనంతపురం, ప్రకాశం, తూర్పు, విశాఖపట్నం, గుంటూరు, కడపలో మొక్కజొన్నకు తెగుళ్లు సోకాయి. దీంతో కర్నూలు జిల్లాలో అత్యధికంగా 650 హెక్టార్ల మొక్కజొన్న దెబ్బతింది, ఇతర పంటలైన మిర్చి, పెసర, మినప, కందులు, చెరకు, ఉల్లి, జొన్న పంటలనూ పురుగు వదలలేదు. దీంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

**సమగ్ర సస్యరక్షణ చర్యలు**

రైతులు తెగుళ్ల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు వేప నూనెను నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు క్లోరోఫైరీఫాస్ 2ఎంఎల్‌ను ఒక లీటరు నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి. లేనిపక్షంలో క్వినాల్‌ఫాస్ 2ఎంఎల్‌ను ఒక లీటరు నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాల్సి ఉంది. వరికి సోకిన ఆకుముడత తెగులు, కాండం తొలుచు పురుగు నివారణకు త్రీజీ గుళికలు, ఎసిఫైట్, క్లోరోఫైరీఫాస్, క్వినాల్‌ఫాస్, ప్రొసిడోఫాస్ క్రిమిసంహారక మందులు వాడాలి. రైతులు ఆయా మండలాల్లో ఉన్న మండల వ్యవసాయాధికారులను సంప్రదించి క్రిసంహారక మందులను తగు మోతాదులో వాడాల్సి ఉంది.

---

## ఏపీలో హోంమంత్రిని డమ్మీ చేశారు: రామకృష్ణ



**విజయవాడ:** టీడీపీ ప్రభుత్వంపై సీపీఐ నేత రామకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు రూ.2.42లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. బాండ్ల పేరుతో చేస్తున్న అప్పులు ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. అసలు రాజధాని కట్టేది ప్రజల కోసమా? కంపెనీల కోసమా? అని నిలదీశారు. ఏపీలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలే లేవని తెలిపారు. ఏపీలో హోంమంత్రిని డమ్మీ చేశారని చెప్పారు.

---

## పోలీసులపై జేసీ వ్యాఖ్యలు అనుచితం : హోంమంత్రి



**తూర్పుగోదావరి (పిఠాపురం) :** పోలీసులపై ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి రెచ్చిపోవడం.. పోలీసు అధికారుల సంఘం అదేస్థాయిలో వార్నింగ్ ఇవ్వడం.. తిరిగి జేసీ తనదైనశైలిలో బదులివ్వడంపై హోంమంత్రి చినరాజప్ప స్పందించారు. జేసీ తీరు ఆయన విజ్ఞతకే వదులుతున్నానని తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో చినరాజప్ప పేర్కొన్నారు. టీడీపీ ఎంపీగా ఉండి ప్రభుత్వ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని చినరాజప్ప అన్నారు. పోలీసు సంఘం ప్రతినిధులు కూడా నాలుకలు కోస్తామని అనడం సమర్థనీయం కాదని హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారన్నారు. పోలీసులు సంయమనంతో పరిస్థితులను బట్టి స్పందించాలని సూచించారు.


---

## పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని తుళ్లూరులోని సి.ఆర్.డి.ఎ ఆఫీసు ఎదుట పారిశుద్ధ్య కార్మికుల ధర్నా నిర్వహించారు. తమకు బకాయిగా ఉన్న జీతాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమసొమ్ముతో సాకో సంస్థ డైరెక్టరు పారిపోయాడని ఆరోపణ చేశారు.

---

## అన్న క్యాంటీన్లలో ఏసీ సౌకర్యం: మంత్రి పుల్లారావు



**రాజధాని వార్తలు, కొవ్వూరు :** పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో అన్న క్యాంట ీన్‌ను మంత్రులు పుల్లారావు, జవహర్ ప్రారంభించారు. అన్న క్యాంటీన్లలో ఏసీ సౌకర్యం కల్పిస్తామని వారు వెల్లడించారు. పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లు దేశానికే ఆదర్శమని తెలిపారు. అన్న క్యాంటీన్లలో 41లక్షల మందికిపైగా భోజనం చేశారన్నారు. రాజధానికి నిధులివ్వకుండా కేంద్రం మోసం చేసిందని మంత్రి విమర్శించారు. కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ప్రతిపక్ష పార్టీలకు లేదని... రాష్ట్రాభివృద్ధిని, ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని మంత్రి పుల్లారావు ధ్వజమెత్తారు.

---

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**(మొదటిపేజీ తరువాయి)**



పోలింగ్ బూత్‌ల పరిధిలో శుక్రవారం నిర్వహించిన రావాలి జగన్..కావాలి జగన్ కార్యక్రమానికి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత కొత్తూరు కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలపై పోలింగ్‌బూత్ పరిధిలోని ఇంటింటికీ తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలన్నారు. అనంతరం పోలింగ్‌బూత్‌ల పరిధిలోని ఇంటింటికీ వెళ్లి నవరత్నాల కరపత్రాలను పంపిణీ చేశారు.

**24న జొన్నవాడలో ప్రత్యేక పూజలు**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ఈ నెల 24న మూడు వేల కిలోమీటర్లకు చేరుకుంటుందని ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన యాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని 24న ఉదయం జొన్నవాడ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు మూడు వేల కొబ్బరికాయలను కొట్టే కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

---

## గోంగూర పచ్చడి లేదా అత్తా?



తృప్తి లేని జీవితానికి చిన్న ఉదాహరణ

---

## టీటీడీలో సేవా టిక్కెట్ల కుంభకోణం



**తిరుపతి :** తిరుమల తిరుపతి దేవస్థానంలో కుంభకోణం చోటుచేసుకుంది. శ్రీవారి సేవా టిక్కెట్ల అమ్మకాలతో భారీగా ఆదాయం సమకూరుతుందన్న విషయం తెలిసిందే. అయితే కొందరు దుండగలు వాటిని కూ డా మార్ఫింగ్ చేసి భక్తులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. కొందరు కేటుగాళ్లు ఐడీలు మార్ఫింగ్ చేసి సేవా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఈ నకిలీ సేవా టిక్కెట్లతో భక్తులను బురిడీ కొట్టిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 2600 సేవా టిక్కెట్లను రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో కర్ణాటక మాజీ ఐఏఎస్ కొడుకు హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత కొన్నేళ్లుగా నకిలీ టిక్కెట్లు తయారు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించినట్టు తెలిపారు. నకిలీ సేవా టిక్కెట్ల ముఠాను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందం కర్ణాటకకు వెళ్లింది.

---


**మీరూ స్పందించండి**

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి

యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజధాని వార్తలు వేదికగా నిలుస్తుంది.

మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా

వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా

ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.

94406 62699

# మమ్మీ ఐ లవ్ యూ...

**అమ్మ ఎలాంటిదో కూతురుకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదు.. ఇది ముమ్మాటికీ నిజం. ఇంతకీ ఎవరి గురించి అనుకుంటున్నారా.. ఇటీవల కాలంలో అర్బన్ నక్సలైట్లుగా అరెస్టు అయి, సుప్రీంకోర్టు ఆదేశంతో గృహనిర్బంధానికి గురైన వారిలో ఒకరైన లాయర్ సుధా భరద్వాజ్ గురించి... ఆమె కూతురు మాయషా లేఖలో ఏం రాసిందో తెలుసుకుందాం..**

ఆమె



సుధా భరద్వాజ్



మాయషా

'ఉదయం 7 గంటలవుతోంది. అమ్మ పరుగున వచ్చి నన్ను నిద్ర లేపింది. పోలీసులు మనింట్లో సోదాలు చేయడానికి వచ్చారు, లే' అని చెప్పింది. ఆ తరువాత ఏం జరిగిందో అందరికీ తెలుసు. అందరూ అమ్మ గురించి రాస్తున్నారు. కాబట్టి, నేను కూడా రాయాలనుకున్నా...మొదట్నుంచీ నా ఆలోచనలకు, అమ్మ ఆలోచనలకు మధ్య చాలా తేడా ఉంది. ఆ విషయంలో చాలాసార్లు వాదులాడుకున్నాం కూడా. 'మనం ఎందుకు ఇలా జీవిస్తున్నాం? ఎందుకు అందరిలా ఉండట్లేదు?' అని చాలాసార్లు అమ్మను అడిగా. 'చూడు నాన్నా, నాకు పేదవాళ్ల మధ్య ఉండటం, వాళ్లతో కలిసి పనిచేయడం ఇష్టం. నువ్వు పెద్దయ్యాక నీకు నచ్చినట్లు ఉండొచ్చు' అని అమ్మ నాతో చెప్పేది. అయినా నాకది నచ్చేదికాదు. 'నువ్వు వేరేవాళ్ల కోసం చాలా సంవత్సరాలు కేటాయించావు. ఇప్పుడు నీ కోసం నువ్వు బతుకు' అని చెప్పేదాన్ని. నాకోసం కూడా తను సమయం కేటాయించకపోవడం నచ్చేది కాదు.

చిన్నప్పుడు నేను యూనియన్‌కు చెందిన ఓ తాతగారి ఇంట్లో ఉండేదాన్ని. వాళ్ల పిల్లలతోనే కలిసి పెరిగా. అమ్మ గుర్తొచ్చినప్పుడల్లా ఆమె చీర పట్టుకొని ఏడ్చేదాన్ని. నాకు ఓసారి జ్వరం వచ్చినప్పుడు బామ్మ నా నుదురు నిమిరింది. ఆ చేతులు అమ్మవేమో అనుకొని నేను ఆనందంతో గట్టిగా అరిచా. కానీ కళ్లు తెరిచి చూస్తే అమ్మ కనిపించలేదు. ఆరో తరగతికి వచ్చాకే నేను అమ్మతో ఎక్కువ సమయం గడపడం మొదలుపెట్టా. అందుకే ఇప్పటికీ మేమిద్దం ఒకరినొకరం సరిగా అర్థం చేసుకోవట్లేదేమో అనిపిస్తుంది. తిండి, నిద్ర గురించి పట్టించుకోకుండా రోజుల తరబడి అమ్మ ఇతరుల కోసం పనిచేయడం, వాళ్ల తరఫున పోరాడటం నేను చూశా. తన గురించి తాను పట్టించుకోకపోవడం నాకు అస్సలు నచ్చేది కాదు.

అమ్మ లాయర్. తాను ఏదైనా కేసును ఒప్పుకున్నప్పుడు దాని గురించే ఆలోచిస్తూ బాధపడేది. అలాంటి కేసులు తన వృత్తిలో భాగమే. అలాంటప్పుడు బాధపడటం ఎందుకని నేను అడిగేదాన్ని. 'మనం కాకపోతే వాళ్ల గురించి ఇంకెవరు ఆలోచిస్తారు' అని అమ్మ చెప్పేది.

'ఆదివాసీల కోసం పనిచేస్తున్నట్లు కొంతమంది చెప్పుకుంటారు. కానీ అదంతా షో కోసమే. వాళ్లు మాత్రం తమ పిల్లల్ని అమెరికాలో చదివిస్తారు' అని ఓసారి ఏదో టీవీ న్యూస్‌లో చెబుతుంటే విన్నా... వాళ్లకు నా గురించి తెలీదేమో. నేను కార్మికుల బస్తీలో ప్రభుత్వ పాఠశాలలో హిందీ మీడియంలో చదువుకున్నా.'నువ్వు ఇంగ్లిష్ మీడియంలో చదువుకొని నన్ను హిందీ మీడియంలో ఎందుకు చదివిస్తున్నావు?' అని అమ్మతో చాలా సార్లు పోట్లాడా... నా అంతట నేనే ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం నేర్చుకున్నా. 12వ తరగతి తరువాతే ఇంగ్లిష్ మీడియంకు మారా...అమ్మను ఇప్పుడు నక్సలైట్ అంటున్నారు. దానివల్ల నాకేం బాధగా లేదు. కానీ జనాలు నిజానిజాలు తెలీకుండా ఏది తోస్తే అది అనేయడం అలవాటు చేసుకోవడం మాత్రం కాస్త ఇబ్బందిగా ఉంది.జనాలు ఏమంటున్నారో, పోలీసులు ఏమంటున్నారో నాకు అనవసరం. అయినా, మా అమ్మ గురించి నాకంటే బాగా ఎవరికి తెలుసు...?

ఎవరు ఏమైనా అననీ... తనకు కూతురిగా నేను చాలా గర్వపడుతున్నా...బేటా, నేను డబ్బు సంపాదించలేదు, కానీ ప్రజల అభిమానాన్ని సంపాదించా' అని అమ్మ నాతో చెబుతుండేది. తను చెప్పింది నిజమే. నాకు ఇప్పుడు అది స్పష్టంగా కనిపిస్తోంది.

**అమ్మా... ఐ లవ్ యూ...**

**'మాయషా'.**

**(మహారాష్ట్రలోని భీమా కోరెగావ్‌లో ఈ ఏడాది జనవరి 1న దళితులుకు ఇతరులకు జరిగిన ఘర్షణ, దాడుల కేసుకు సంబంధించి దేశవ్యాప్తంగా దాడులు చేసిన పుణె పోలీసులు మోడీ హత్యకు కుట్రపన్నారంటూ ఐదుగురు మానవ హక్కుల ఉద్యమకారులు – వరవరరావు, సుధా భరద్వాజ్, గౌతమ్ నవ్‌లాఖా, వెర్నన్ గొంజాల్వెజ్, అరుణ్ ఫెరీరాలను ఆగస్టులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే..)**

## కాలమ్

### చంపెయ్..

చంపెయ్.. ఎవడిని వదలొద్దు...
నడిరోడ్డు మీద నరికి చంపెయ్...
నీ గుమ్మంలో రోజు పాలు పోసే వాడిది ఏ కులమో కనుక్కుని మీ వాడు కాకపోతే చంపెయ్..
మీ ఇంట్లో ఎవడిదైనా పాడె మోయాల్సి వచ్చి శ్మశానానికి వెళ్ళినప్పుడు కాటి కాపరి మీ కులం కాకపోతే చంపెయ్..
నువ్వు బయట తినే తిండి వండేదెవరో..
ఆ కాయగూరలు తెచ్చేదేవరో..
వాళ్ళు నీ వాళ్ళు కాకపోతే చంపెయ్..
నీ పిల్లలకు పాఠాలు చెప్పే స్కూల్ టీచర్ ఏ కులమో కనుక్కుని నీది కాకపోతే చంపెయ్...నువ్వు వేసుకున్న బట్టలు కుట్టిన వారు ఎవరో..
ఉతికారేసే వారు ఎవరో....
వాళ్ళ కులం కనుక్కుని..
బట్టలు చింపుకొని... వాళ్ళని చంపెయ్...
నీకు పూలు అమ్మే అక్కని.. నీకు రోజు పేపర్ వేసే తమ్ముని..
నీకు జుట్టు కత్తిరించే వాడిని.. వీళ్లందరిది నీ కులం కాకపోతే చంపెయ్..
లేదా....???? నీలోని మృగాన్ని చంపెయ్...
మనముంటున్నది అడవిలో కాదని సంఘంలో అని గుర్తుకురాని నీ అజ్ఞానాన్ని చంపెయ్.. లేదా...?? చచ్చిపో..

## 28న మెడికల్ షాపులు బంద్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఏపీ వ్యాప్తంగా ఈనెల 28న మెడికల్ షాపులు బంద్ పాటించనున్నాయి.ఆన్‌లైన్ విధానంలో మందుల విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం తెస్తున్న ఫార్మసీ విధానాన్ని నిరసిస్తూ ఆలిండియా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఈ నెల 28న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్‌కు పిలుపునివ్వగా ఈ బంద్‌కు మద్దతిస్తున్నట్లు సీమాంధ్ర కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ తెలిపింది. కాగా బంద్‌కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

## దసరా సెలవులను ప్రకటించిన ప్రభుత్వం

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు అక్టోబరు 9 నుంచి 21వ తేదీ వరకు దసరా సెలవులుగా పరిగణించాలని ప్రభుత్వం ఆదేశించింది.. 21న ఆదివారం సెలవు కావడంతో పాఠశాలలు 22 నుంచి పనిచేయాలని పేర్కొంది.

## గుంటూరులో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

**గుంటూరు:** భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని జిల్లాలో శనివారం నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ చూస్తోందని, దళితుల హక్కులు కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని మంత్రి డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వం దళితులకు అండగా నిలిచిందని తెలిపారు. దళితుల అభివృద్ధికి ఏమాత్రం సహకరించని వ్యక్తి జగన్ అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, గిరిజనులందరూ కలిసిరావాలని మంత్రి ఆనందబాబు పిలుపునిచ్చారు.

## బీకాంలో ఫిజిక్స్.. ఆవు ఆక్సిజన్





మనం ఎలాంటి వారిని ఎన్నుకుంటున్నామంటే బీకాంలో ఫిజిక్స్ చదివిన వారిని, ఆవు ఆక్సిజన్ విడుదల చేస్తుందని, వేదకాలంలోనే ల్యాప్‌టాప్‌లు ఉన్నాయంటున్న ఇంకా చెప్పుకుంటూ పోతే చాంతాండంత అవుతుంది.. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌కు చెందిన మంత్రి ఈ మాటలు అంటుంటే మూడో క్లాసు పిల్లాడు కూడా నవ్వుకుంటున్నాడు..

ఆవుతోపాటు భూమ్మీద ఏ జీవ రాశి అయినా సరే ఆక్సిజన్‌ను తీసుకొని కార్బన్ డై అక్సైడ్ ను విడుదల చేస్తాయి. ఇది మనం చిన్నప్పటి నుంచి పుస్తకాల్లో చదువుకున్నాం.. ఎన్నో పరిశోధనలు కూడా ఇదే తేల్చాయి. అదే సమయంలో మొక్కలు చెట్లు మాత్రం కార్బన్ డై అక్సైడ్ ను తీసుకొని ఆక్సిజన్ ను విసర్జిస్తాయి. అందుకే మొక్కలు మనకు ప్రాణదాతలు అని అంటుంటారు. ఇంత చిన్న లాజిక్ ను ఏ 3వ తరగతి స్టూడెంట్ ను అడిగినా చెబుతారు. కానీ ఉత్తరాఖండ్ మంత్రికి మాత్రం తెలియకపోవడం గమనార్హం.తాజాగా ఉత్తరాఖండ్ అసెంబ్లీ సమావేశాల్లో ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని తీర్మానం చేశారు. ఈ తీర్మానంలో మాట్లాడిన ఉత్తరాఖండ్ పశు సంవర్ధకశాఖ మంత్రి రేఖా ఆర్య ఆవుపై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

రేఖా ఆర్య మాట్లాడుతూ.. 'ఆవు ఆక్సిజన్ ను తీసుకోవడమే కాదు.. బయటకు కూడా ఆక్సిజనే విడుదల చేస్తుంది' అంటూ (బీజేపీలో సంగం మంది దీన్నే చెబుతారు)వ్యాఖ్యానించారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమె ఇంత తెలివితక్కువ మాట మాట్లాడేసరికి బయటకొచ్చాక విలేకరులు దీని గురించి వివరణ కోరారు. దీనిపై రేఖ ఆర్య మాట్లాడుతూ 'ఆవు ఆక్సిజన్ ను తీసుకొని అదే ఆక్సిజన్ ను విడుదల చేస్తుంది. ఆవు నుంచి స్వచ్ఛమైన పాలు వస్తాయి. నెయ్యి తయారవుతుంది. దీంతో ఆవులో ఎలాంటి చెడు ప్రక్రియ జరగదు. చెడు శక్తికానీ ఉండదు. ఈ లెక్క ప్రకారం కచ్చితంగా చెప్పగలను ఆవు ఆక్సిజన్ ను మాత్రమే విడుదల చేస్తుంది' అని తనదైన శైలిలో వివరణ ఇచ్చింది. మంత్రిగారి సమాధానంతో అవాక్కైన జర్నలిస్టులు వెంటనే ఢిల్లీలోని జువాలజీ ప్రొఫెసర్ ను కలిసి ఇది నిజమేనా అడిగేశారు.. ఆమె మాటలు తప్పు అని నిరూపించడానికి ఈ పని చేవారు..

'మనుషులు 21శాతం ఆక్సిజన్ ను లోపలికి పీల్చుకుంటే అందులో మన శరీరం 4 నుంచి 5శాతం మాత్రమే వినియోగించుకుంటాం.మిగతాది బయటకు విడుదల చేస్తాం. బయటకు కార్బన్ డై అక్సైడ్ తోపాటు ఇతర వాయువులు విడుదలవుతాయి' అని జువాలజీ ప్రొఫెసర్ వివరించారు. ఇదే పద్ధతి ఆవుకు ఇతర జీవరాశులకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో మంత్రి నోట్లో వెలక్కాయ పడ్డట్టయ్యింది.

# రాజధాని క్లాసిఫైడ్స్

### నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్: 9440662699

**రాయపూడి**
రియల్ఎస్టేట్ క్రయ, విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 98484 42436

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

### షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

### ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ - రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెంకటపాలెం**
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

### విద్యా సంస్థలు

**ఐనవోలు**
విఐటీ-ఏపీ యూనివర్సిటీ
ఫోన్ :0863 2370444

**నీరుకొండ**
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ
ఫోన్ :0863 2343000


**గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**

**- మేనేజర్**

ప్రకటనలకు సంప్రదించండి 7680994755

## జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తా

### ఏపీయూడబ్ల్యూజే నాయకులకు సీఎం హామీ



**రాజధాని వార్తలు, అమరావతి :** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయమని, గృహ నిర్మాణ పథకం అమలులో ఇబ్బందికరమైన నిబంధనల సడలింపునకు అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును ఏపీయూడబ్ల్యూజే నాయకులు బుధవారం కలిశారు. గృహ నిర్మాణ పథకం అమలుకు సంబంధించి కొన్ని నిబంధనలు సడలించేందుకు మంత్రి కాల్వ శ్రీనివాసులు తీసుకున్న చర్యలను వివరించారు. మరి కొన్ని నిబంధనల్లో కూడా మార్పులు చేయాలని కోరారు. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలతోపాటు అమరావతిలో గృహ నిర్మాణం వెంటనే అమలులోకి వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై చంద్రబాబు స్పందిస్తూ.. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాగా నంద్యాలలో అక్టోబరులో జరిగే ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల ప్రారంభానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వి. సుబ్బారావు సీఎంను ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించారు. సీఎంను కలసిన వారిలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్, సీనియర్ నాయకులు ఆలపాటి సురేష్ తదితరులున్నారు.

### తెలంగాణలో 19స్థానాల్లో టీడీపీ పోటీ

## అభ్యర్థుల ఖరారు

తెలంగాణ తెలుగుదేశం

**హైదరాబాద్ :** తెలంగాణ ముందస్తు ఎన్నికల నేపథ్యంలో, మహాకూటమిలో సీట్ల సర్దుబాటు అంశం ఒక కొలిక్కి వచ్చింది. టీడీపీ పోటీ చేయాలనుకుంటున్న 19 నియోజకవర్గాల్లో అభ్యర్థుల జాబితాను టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డికి టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ అందజేసినట్టు తెలుస్తోంది. ఎక్కడైతే టీడీపీ బలంగా ఉందని భావిస్తోందో ఆ నియోజకవర్గాల్లో మాత్రమే టీడీపీ పోటీ చేయనుందని తెలుపుతూ తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కోరుట్ల - ఎల్. రమణ (టీటీడీపీ అధ్యక్షుడు)కూకట్ పల్లి - శ్రీనివాసరావు (జీహెచ్ఎంసీ టీడీపీ ఏకైక కార్పొరేటర్),సికింద్రాబాద్ - కూన వెంకటేష్ గౌడ్,ఉప్పల్ - వీరేందర్ గౌడ్,ఖైరతాబాద్ - బీఎన్ రెడ్డి (టీఎస్టీయూసీ అధ్యక్షుడు),మక్తల్ - కొత్తకోట దయాకర్ (మాజీ ఎమ్మెల్యే, ఎంపీ),రాజేంద్రనగర్ - ఎం. భూపాల్ రెడ్డి,శేరిలింగంపల్లి - మండవ వెంకటేశ్వర రావు లేదా మొవ్వా సత్యనారాయణ,కంటోన్మెంట్ - ఎంఎన్ శ్రీనివాసరావు (గ్రేటర్ హైదరాబాద్ టీడీపీ అధ్యక్షుడు),ఆర్మూర్ - ఆలేటి అన్నపూర్ణ (మాజీ ఎమ్మెల్యే)హుజూరాబాద్ - ఇనగాల పెద్దిరెడ్డి (మాజీ మంత్రి),ఆలేరు - శోభారాణి (టీటీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు),కోదాడ - బొల్లం మల్లయ్య యాదవ్,పరకాల / వరంగల్ వెస్ట్ - రేవూరి ప్రకాశ్ రెడ్డి,మిర్యాలగూడ - శ్రీనివాస్ (వ్యాపారవేత్త),ఖమ్మం - నామా నాగేశ్వరరావు,సత్తుపల్లి - సండ్ర వెంకట వీరయ్య, దేవరకద్ర - రావుల చంద్రశేఖర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే, ఎంపీ),మహబూబ్ నగర్ - చంద్రశేఖర్ ఎన్నికల బరిలో ఉన్నారు.

## వివాదాంశాలు టచ్ చేయని క్రిష్



ఎన్టీ రామారావు బయోపిక్ 'ఎన్టీఆర్' పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. నందమూరి తారక రామారావు జీవితంలో పాజిటివ్ అంశాలతో పాటు ఎన్నో వివాదాలు కూడా ఉన్న విషయం అందరికి తెలిసిందే. ఎన్టీఆర్ బయోపిక్ లో కేవలం పాజిటివ్ అంశాలను మాత్రమే చూపించి, నెగటివ్ అంశాలు వివాదాస్పద అంశాలను చూపించకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చిన్న వివాదం కూడా లేకుండా సినిమాను తీయాలని క్రిష్ భావిస్తున్నాడు. అందుకోసం పక్కా ప్లాన్ తో ముందుకు వెళ్తున్నాడు. ఇప్పటికే ఎన్టీఆర్ కు చంద్రబాబు వెన్ను పోటు ఎపిసోడ్ ను చిత్రంలో లేకుండా ప్లాన్ చేసిన క్రిష్ తాజాగా ఎన్టీఆర్ - ఏయన్నార్ ల వివాదం కూడా చూపించడం లేదని సమాచారం అందింది.

## రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు శుభవార్త

**రాజధాని వార్తలు అమరావతి :** 20 వేలకు పైగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి ఆమోదం గ్రూప్ 1, గ్రూప్ 2, 3, డీఎస్సీ, పోలీస్ శాఖలతో సహా వివిధ శాఖల్లోని 20,010 ఖాళీ భర్తీ ఏపీపీఎస్సీ, డీఎస్సీ ద్వారా ప్రత్యక్ష పద్ధతిలో ఖాళీల నియామకం వివిధ శాఖలలో ప్రస్తుతం వున్న ఖాళీలు, అవసరాల దృష్ట్యా మెగా రిక్రూట్‌మెంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

**మొత్తం నియామకాల వివరాలు :**

గ్రూప్-1 ఖాళీలు 150, గ్రూప్-2 ఖాళీలు 250, గ్రూప్-3 ఖాళీలు 1,670
డీఎస్సీ ద్వారా భర్తీ చేసే ఖాళీలు 9,275, పోలీస్ ఎగ్జిక్యూటివ్, ఏపీఎస్ఎల్‌పీఆర్‌బీ ఖాళీలు 3,000, వైద్య శాఖలో ఖాళీలు 1,604
ఇతర ఖాళీలు 1,636, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులు 310, జూనియర్ లెక్చరల్ (ఇంటర్మీడియేట్) పోస్టులు 200 ఏపీఆర్ఈఐ సొసైటీ పోస్టులు 10, ఏపీఆర్ఈఐ సొసైటీ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ పోస్టులు 5 డిగ్రీ కాళాశాల లెక్చరర్ పోస్టులు 200

## 2 నుంచి జేఈఈ, నీట్‌లకు ఉచిత శిక్షణ

**హైదరాబాద్ :** ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షలకు తెలంగాణ ఇంటర్ బోర్డు ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది.అక్టోబర్ 2 నుంచి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలుచేసి వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనుంది.ప్రతి జిల్లాల్లో నీట్, జేఈఈ కి 40 మంది చొప్పున 80మందిని ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇస్తామంది.కాగా ఇప్పటికి ఎంసెట్ శిక్షణ మంచి ఫలితాన్ని ఇస్తోన్న సంగతి తెలిసిందే.

## బ్యాంకుల దివాళాతో

# ముంచుకొస్తున్న ముప్పు

భారతీయ బ్యాంకులు గత 10 ఏళ్లలో ఎప్పుడూ లేనంత ఎక్కువగా 2018లో నష్టాలు మూటగట్టుకున్నాయి. ఈ ఏడాది మార్చి వరకూ లక్షా 44 వేల కోట్ల రూపాయలు మునిగిపోయినట్టు రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ చెబుతోంది. ఇందులో 83 శాతం డబ్బు ప్రభుత్వ బ్యాంకులకు చెందిందే. ఇది గత ఏడాదితో పోలిస్తే 62 శాతం ఎక్కువ.


**బ్యాంకుల మునకతో సామాన్యుడి వెతలు**

బ్యాంకులు మునిగిపోతే, ఆ ప్రభావం సామాన్యులపై ఎలా ఉంటుందో ఆర్థిక వ్యవహారాల నిపుణులు అశుతోష్ సిన్హా ఇలా చెబుతున్నారు. ఐసీఆర్ఏ గణాంకాల ప్రకారం బ్యాంకుల ప్రస్తుత పరిస్థితి ఎన్‌పీఏ(నాన్ పెర్ఫారెన్స్ ఎసెట్స్) పెద్ద ప్రమాదంలో పడింది. దీనిని "రైట్ ఆఫ్" అంటారు. సాధారణంగా చెప్పాలంటే, ఒక బ్యాంకు ఈ ఏడాది మార్చి వరకు రుణాలుగా ఇచ్చిన 1.44 లక్షల కోట్ల రూపాయలు ఇక తిరిగి రావు అని నిర్ణయించడం. అంటే అంత మొత్తానికి ఆ బ్యాంకు మునిగిపోయింది. ఈ నష్టాల్లో ప్రభుత్వ బ్యాంకులకు 83 శాతం భాగం ఉంది. ఈ ప్రభావం నేరుగా సామాన్యులపై పడుతుంది. ఎవరైనా ఏదైనా లోన్ తీసుకోడానికి బ్యాంకుకు వెళ్తే, వారికి రుణం దాదాపు దొరకదు. లేదా కష్టంగా దొరుకుతుంది. దీంతో చిన్నా, మధ్యతరగతి పరిశ్రమలు మూతపడతాయి. దీంతో నిరుద్యోగ సమస్య మరింతగా విజృభిస్తుంది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది. ఉన్నత విద్యా,వైద్యం ప్రియమవుతాయి.

**బ్యాంకింగ్ వ్యవస్థ**

ప్రస్తుతం ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడానికి అసలు డబ్బులే లేవు. బ్యాంకులు ఎలా రుణాలు ఇస్తాయి ? అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ బ్యాంకులో ఒక లక్ష రూపాయలు జమ చేస్తే, బ్యాంకు ఆ లక్ష రూపాయలను తన దగ్గర ఉంచుకోదు. అది దాన్ని అప్పుగా వేరే వాళ్లకు ఇస్తుంది. సాధారణంగా ఎవరైనా జమ చేసే మొత్తానికి బ్యాంకులు నాలుగు శాతం వడ్డీ చెల్లిస్తాయి. కానీ తాము రుణం ఇచ్చిన వారి నుంచి మాత్రం దానికంటే ఎక్కువ వడ్డీ తీసుకుంటాయి. అది హోమ్ లోన్ అయితే సుమారు 8.5 శాతం, కంపెనీలకు లోన్ అయితే అంతకంటే ఎక్కువ వడ్డీ రేటు ఉంటుంది. తక్కువ రేటింగ్ ఉన్న కంపెనీలకు అయితే వడ్డీ రేటు 11 నుంచి 12 శాతం ఉంటుంది. రుణ గ్రహీతలను బట్టి ఈ వడ్డీ రేట్లు మారుతుంటాయి. నాలుగు శాతం వడ్డీ చెల్లించే మొత్తానికి 12 శాతం వడ్డీ రాబట్టడం ద్వారా బ్యాంకులు లాభాలు ఆర్జిస్తాయి. దీనిని "నెట్ ఇంట్రెస్ట్ మార్జిన్" అంటారు. ఇలా రుణాలుగా బయటకు ఇచ్చిన డబ్బులు తిరిగి వచ్చినపుడు, ఆ డబ్బును బ్యాంకులు మళ్లీ వేరే వారికి లోన్ ఇస్తాయి. కానీ ఇప్పుడు ప్రభుత్వ బ్యాంకుల పరిస్థితి దీనంగా మారింది.

ఉదాహరణకు ఐడీబీఐ బ్యాంకు విషయానికే వస్తే అందులో ప్రభుత్వం వాటా చాలా ఉంది. ఆ బ్యాంకులో మొత్తం ఎన్‌పీఏ సుమారు 30 శాతం ఉంది. బ్యాంకులు రుణం ఇచ్చినపుడు వారికి సమర్పించిన కేవైసీ సరిగా ఉండకపోవడం. అంటే ఇచ్చిన రుణానికి బ్యాంకు కచ్చితమైన సెక్యూరిటీ గ్యారంటీ తీసుకోకపోవడం వంటి సందర్భాల్లో రైట్ ఆఫ్ చేయాల్సి వస్తుంది.




**ఆర్బీఐ బలోపేతానికి, బ్యాంకుల మొండి బకాయిల వసూళ్లకు కంకణం కట్టుకున్న ఆర్థికవేత్త ,ఆనాటి ఆర్బీఐ గవర్నర్ రఘురామ్‌రాజన్‌ను వేధించి సాగనంపిన బీజేపీ ప్రభుత్వం రోజు రోజుకు పెరుగుతున్న బాకీలతో సతమతమై అమెరికాలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా ఉన్న ఆయనను చచ్చినట్లు పిలిపించింది. వాస్తవానికి బ్యాంకుల కుంభకోణాలు,పెరిగిపోతున్న నిరర్థక ఆస్తుల నుంచి బ్యాంకులను గట్టెంక్కించడానికి ఏం చర్యలు చేపట్టాలని సీనియర్ బీజేపీ నాయకుడు మురళీమనోహర్ జోషి నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ ప్రస్తుత రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ బృందాన్ని సర్ధుబాటు చర్యలపై ప్రశ్నించగా వారంతా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో రంగరాజన్‌ను పిలిపించక తప్పలేదు.**

**మూసేయడం మంచిది**

ఇలాంటి గడ్డ పరిస్థితుల్లో బ్యాంకులు మూసివేయడమే మంచిది. లేందంటే అవి మరింత సమస్యల్లో చిక్కుకుపోతాయి. బ్యాంకు తన డబ్బును తాను ఎందుకు రికవర్ చేయలేకపోతోంది అనేవి మనం ఆలోచించాలి. ఏ బ్యాంకులు సరిగా పనిచేయలేదో, వాటిని గట్టున పడేయడానికి మనం మళ్లీ టాక్స్ కడదాం, లేదా డబ్బులు చెల్లిద్దాం అని ఎవరైనా చెబితే, అది అనర్థమే అవుతుంది.

**బ్యాంకుల బాదుడు**

వేల కోట్లు రుణాలు ఎగ్గొట్టి, విదేశాలు చెక్కేయడం లేదంటే లక్షల కోట్లు ప్రభుత్వ బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని విచ్చలవిడిగా ఖర్చుపెడుతూ స్వర్గ సుఖాలను అనుభవించే వారి నుంచి బకాయిలు వసూలు చేయలేని బ్యాంకులు సామాన్యులను మాత్రం బాదుడే..బాదుడు..అకౌంట్లలో కనీస నగదు లేదని, ఏటీఎం ద్వారా ఎక్కువ సార్లు నగదు డ్రా చేశారని,ఎస్ఎంఎస్‌లకు , నెట్ బ్యాంకింగ్‌లకు, అకౌంట్ ఉన్న బ్రాంచ్‌కు కాకుండా ఇతర బ్రాంచుల్లో నగదు జమ చేశారని,ఖాతాదారులపై బ్యాంకులు భారీగా వడ్డిస్తున్నాయి. 2017–18 నాటికి జరిమానాల పేరుతో అక్షరాల ఐదువేల కోట్లు బ్యాంకులు ముక్కుపిండి వసూలు చేశాయి. 2017 ఏప్రిల్‌లో కొత్త నియమ నిబంధనలను అమలు లోకి తీసుకువచ్చి ఖాతాదారులకు చుక్కలు చూపుతున్నారు. ఎందుకింత చార్జీలని బ్యాంకు అధికారులను నిలదీస్తే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ను అలా రూపొందించారని తమదేమీలేదని సెలవిస్తున్నారు.

– బోస్

**లాభాల బాటలో ప్రైవేటు బ్యాంకులు**

మార్కెట్లో ప్రైవేటు బ్యాంకులు మాత్రం లాభాల్లో ఎలా నడుస్తున్నాయి? అనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. బ్యాంకులు ఎప్పుడు రుణం ఇచ్చినా, దాని కోసం రకరకాల గ్యారంటీలు తీసుకుంటాయి. బ్యాంకులు ఈ గ్యారంటీని సెక్యూరిటైజ్ చేయాల్సుంటుంది. అవి భద్రమైనవే అని గ్యారంటీ తీసుకోవాలి. అంటే బ్యాంకు ఏదైనా కంపెనీకి అప్పు ఇస్తున్నప్పుడు, మొదటి రెండేళ్ల వరకూ అది వడ్డీ వేయకుండా ఉండాలి. కానీ ఆ తర్వాత అంటే 25వ నెల నుంచి ఆ కంపెనీ దగ్గర ఉన్న లాభాల నుంచి రుణ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. అదానీ గ్రూప్ ఆస్ట్రేలియాలో మైనింగ్ ప్రాజెక్ట్ కోసం ఎస్‌బీఐ నుంచి సుమారు 6 వేల కోట్ల రూపాయలు లోన్ తీసుకుంటుందని వార్తలు వచ్చాయి. కానీ అప్పటికే అదానీ గ్రూప్ ఆ బ్యాంక్ నుంచి 72 కోట్ల రూపాయల లోన్ తీసుకుని ఉంది. ఇలాంటి స్థితిలో ఆ సంస్థకు మరింత రుణం ఇవ్వడం అనేది సరి కాదు. ఇలాంటి లోపభూయిష్టమైన చర్యలతోనే కేంద్రం ప్రభుత్వరంగ బ్యాంకులను ముంచింది.



రాజన్ నిజాలను కుండబద్దలు కొట్టినట్లు వెల్లడించారు. తన హయాంలో మొండిబకాయిదార్లపై చర్యలు తీసుకునేందుకు అత్యున్నత స్థాయి బ్యాంకు మోసాల జాబితాను ప్రధాని కార్యాలయానికి అందచేసినా కనీస చర్యలు చేపట్టలేదని కేంద్ర ప్రభుత్వ గుట్టు రట్టు చేశారు. దీనిపై ఆయన 17 పేజీల నివేదికను పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ మురళీ మనోహర్‌జోషికి అందచేశారు. అంతకు ముందున్న యూపీఏ, ఎన్‌డీఏ రెండు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలు , ప్రాజెక్టుల వ్యయాలు పెరిగిపోవడంతో మొండిబకాయిలు పెరిగేందుకు దోహదపడ్డాయని, ఎడా పెడా రుణమాఫీలు ప్రకటించడంతో ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆయన వివరించారు. ముద్రారుణాల వంటి కేంద్ర ప్రభుత్వ రుణాల వల్ల ఆర్థిక సమస్యలు తలెత్తాయని రాజన్ వివరించారు. బ్యాంకులు అందిస్తున్న రుణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తన హయాంలో ఆర్బీఐ ఫ్రాడ్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటుచేసిందని, మోసాల కేసులను గుర్తించి నిఘా సంస్థలకు సహకారాన్ని అందించినట్లు ఆయన వివరించారు. అత్యున్నత స్థాయి మోసాలకు పాల్పడినవారిని గుర్తించి ప్రధాని కార్యాలయానికి సమాచారం అందించడంతోపాటు చర్యలకు సహకరించాలని కోరినట్లు ఆయన పార్లమెంటరీ కమిటీకి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాతత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు.


**పర్యవేక్షణ యంత్రాంగం తప్పనిసరి**

బ్యాంకుల మొండి పద్దులను తగ్గించుకునేందుకు పర్యవేక్షణ యంత్రాంగం అవసరమని, బ్యాంకుల పరిపాలనను మెరుగు పరుచుకోవాలని ఆయన సూచించారు. రుణాల రికవరీ ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. ఆర్బీఐలో ప్రభుత్వం నామినీల పర్యవేక్షణ అంతంత మాత్రమేనని, రాజకీయ నాయకుల జోక్యం నుంచి ఆర్బీఐను తప్పించాలని రాజన్ కోరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరచి బ్యాంకుల పటిష్టతకు చర్యలు చేపట్టాలని సామాన్యులు కోరుకుంటున్నారు.

## వినాయక విగ్రహాల్లో చేపల ఆహారం

ఏటా జరుపుకునే వినాయక చవితికి పర్యావరణహిత గణపతి విగ్రహాల ప్రస్తావన వస్తుంది. ముంబయికి చెందిన 'స్ప్రౌట్' అనే సంస్థ ఏటా వినాయక చవితి సమయంలో ప్రత్యేకమైన గణపతి బొమ్మలను తయారు చేస్తోంది. చేపల ఆహారాన్ని ఆ బొమ్మల్లో పెడుతోంది. బొమ్మను నిమజ్జనం చేశాక, చేపలు వాటిలోని ఆహారాన్ని తింటాయన్నది వారి ఆలోచన. ఈ బొమ్మల తయారీలో ఆరేళ్లుగా ఔత్సాహికులకు శిక్షణ కూడా ఇస్తోంది. కొన్నేళ్ల క్రితం గణపతి బొమ్మల తయారీకి సహజమైన రంగుల్ని వాడాం. కానీ, అవి కూడా సముద్ర జీవులకు నష్టం కలిగిస్తాయని గుర్తించాం. అందుకే చేపల కోసం ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాం. చాలామంది చేపల కోసం అక్వేరియంలో ఆహారం జల్లుతుంటారు. అలాంటి ఆహారాన్నే గణపతి బొమ్మలో పెడితే చేపలు వాటిని తింటాయని భావించి, ఈ గణపతి బొమ్మల తయారీ ప్రారంభించామని స్ప్రౌట్ సంస్థ డైరెక్టర్ ఆనంద్ పెండార్కర్ వివరించారు.

'మొదట అచ్చులో మట్టి ముద్దను పెడతాం. దాన్ని బయటకు తీసే సమయంలో గణపతి రూపం ఏర్పడుతుంది. ఆ బొమ్మ కింది భాగంలో కొంత మట్టిని తొలగిస్తాం. ఆ తరువాత బొమ్మకు తుది మెరుగులు దిద్ది 8–10రోజుల పాటు ఎండ పెడతాం.



తరువాత శాండ్ పేపర్‌తో పాలిష్ చేస్తాం. మొదట తెల్లటి కోటింగ్ వేసి, పసుపు, కుంకుమ, ముల్తానీ మట్టి లాంటి సహజరంగుల్ని అద్దుతాం. రంగులు ఎండిపోయాక బొమ్మ లోపల చేపల ఆహారం పెట్టి కాగితంతో సీలు వేస్తాం. బొమ్మను నిమజ్జనం చేసే సమయంలో ఆ కాగితాన్ని తొలగించాలి. బొమ్మ కరిగే కొద్దీ బయటకు వచ్చే ఆహారాన్ని చేపలు తింటాయి' అని ఆయన తెలిపారు. వచ్చే ఏడాది మనం కూడా ఇలాంటివి ట్రై చేద్దాం.

## భీతావహ విమానయానం

విమానంలో కేబిన్ ప్రెషర్ (గాలి ఒత్తిడి)ని నియంత్రించే స్విచ్‌ను ఆన్ చేయటాన్ని పైలట్లు మరచిపోవటంతో.. 30 మందికి పైగా ప్రయాణికులు అస్వస్థతకు గురైన ఘటన మూడురోజుల క్రిందట జరిగింది. జెట్ ఎయిర్‌వేస్‌కు చెందిన 9డబ్ల్యూ 697 విమానం.. ముంబై నుంచి జైపూర్ వెళ్లటానికి టేకాఫ్ తీసుకున్న కొద్దిసేపటికే వెనుదిరిగింది. వారిలో కొందరికి ముక్కులు, చెవుల నుంచి రక్తస్రావం జరగడంతో వెనక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ విమానంలో 166 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానం క్షేమంగా ల్యాండయ్యారు.

ఈ ఘటనతో విమానం కాక్‌పిట్ సిబ్బందిని విధుల నుంచి తొలగించి, దర్యాప్తు జరుపుతున్నామని కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ చెప్పింది. విమానంలో కేబిన్ ప్రెషర్‌ను నియంత్రించే స్విచ్‌ని ఆన్ చేయటం సిబ్బంది మరచిపోయారని.. భారత విమానయాన నియంత్రణ సంస్థ అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) సీనియర్ అధికారి లలిత్‌గుప్తా మీడియాకు తెలిపారు. ఆ విమానంలోని మరొక ప్రయాణికుడు.. తన ముక్కు నుంచి రక్తం కారుతున్న ఫొటోను ట్వీట్ చేస్తూ విమానయాన సంస్థ "ప్రయాణికుల భద్రతను పూర్తిగా విస్మరించింది" అని ఫిర్యాదు చేశారు. విమానం 'కేబినెట్ ప్రెషర్ కోల్పోవటం వల్ల' వెనక్కు వచ్చిందని.. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి 'చింతిస్తున్నామ'ని జెట్ ఎయిర్‌వేస్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విమానంలో 166 మంది ప్రయాణీకులు ఐదుగురు సిబ్బందితో బయలు దేరిన ఈ విమానం ముంబైలో ల్యాండయింది. బాధితులకు అత్యవసర వైద్యం అందించారని, దీనిపై ఏర్పాటు చేసిన దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తున్నామని ఆ విమానయాన సంస్థ తెలిపింది.

ఈ ఏడాది జనవరిలో జెట్ ఎయిర్‌వేస్ సంస్థ.. 



లండన్ నుంచి ముంబై వస్తున్న తమ విమానం కాక్‌పిట్‌లో కొట్టుకున్నారన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో ఇద్దరు పైలట్లను విధుల నుంచి తప్పించింది. మొత్తం 324 మంది ప్రయాణికులతో వస్తున్న ఆ విమానం క్షేమంగా ల్యాండయింది.

**విమానంలో కేబిన్ ప్రెషర్ పోయినప్పుడు ఏం చేయాలి?**

విమానం బయలుదేరటానికి ముందు.. సిబ్బంది కొన్ని సూచనలు చేస్తారు. వారి సూచనలు పాటిసూ మీ పైన ఉన్న ఆక్సిజన్ మాస్క్‌ను మీవైపు లాక్కోవాలి. పిల్లలకు మాస్కు పెట్టే ముందు మీరు పెట్టుకోవాలి. విమానాల్లో తరచుగా ప్రయాణించే వాళ్లు కొందరికి అవి బట్టీగా కూడా వచ్చుంటాయి. ప్రయాణికులను తీసుకెళ్లే విమానాలు సాధారణంగా సముద్రం మట్టం నుంచి 40 వేల అడుగుల ఎత్తుల్లో ప్రయాణిస్తుంటాయి. ఆ ఎత్తులోని గాలిలో ఆక్సిజన్ చాలా చాలా తక్కువగా ఉంటుంది. అక్కడ మామూలుగా ఊపిరి తీసుకుంటే.. 12 సెకన్లలోనే స్పృహ కోల్పోయి కొద్ది సేపటికి చనిపోవటం జరుగుతుంది. కాబట్టి విమానం లోపలికి వెళ్లగానే ఆక్సిజన్ మాస్క్‌లను ఒకసారి చెక్ చేసుకుంటే మంచిది.



## రాజధాని వార్తలు 4వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

| | | | | |
|---|---|---|---|---|
| శివ<br>జనసేన కార్యకర్త<br>(ఐనవోలు) | జొన్నలగడ్డ మనోజ్ కుమార్<br>సాయి గణేష్ ట్రేడర్స్<br>(వెలగపూడి) | డా॥ ఎం.ఎ రహమాన్<br>ఆష్రఫ్ హాస్పటల్<br>(విజయవాడ) | డా॥ శ్రీమన్నారాయణ<br>ఆంధ్ర హాస్పటల్<br>(విజయవాడ) | సన్నిధి<br>వెంకట పున్నారావు<br>ఎల్.ఐ.సి (తుళ్లూరు) |
| ప్రసాద్ బాబు<br>జనవాహిని పార్టీ అధ్యక్షులు<br>(హైదరాబాద్) | రాజనాల (బాజ్జి)<br>ఏటిఏ అధ్యక్షుడు<br>(విజయవాడ) | డా॥ రహీమ్ బాషా<br>హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్<br>(మందడం) | వి.జ్ఞానానందం<br>లూథరన్ దేవాలయ చర్చి అధ్యక్షుడు<br>(ఐనవోలు) | డా॥ మెహేబూబ్<br>న్యూఫేస్ క్లినిక్<br>(విజయవాడ) |
| కాటూరు<br>రవీంద్ర త్రివిక్రమ్<br>లాయర్, (విజయవాడ) | రాజేష్<br>సదరన్ గ్రాండ్ హోటల్<br>(విజయవాడ) | చిగురుపాటి<br>స్వాగత్ మెస్ (వెజ్)<br>(మల్కాపురం) | టి.వి.కె.ఎస్ శాస్త్రీ<br>హిమాబిందు క్యాటర్స్<br>(విజయవాడ) | గాదె నాగేశ్వరరావు<br>(జనసేన పార్టీ), సాయి లాస్య రియల్ ఎస్టేట్స్ అండ్ ఫైనాన్స్ కన్సెల్టెన్సీ (వెంకటపాలెం) |
| డా॥ డి. మస్తాన్<br>రిటైర్డ్ ప్రొఫెసర్,ఎ.ఎమ్.యు<br>(గుంటూరు) | విజయ్ కుమార్ రెడ్డి<br>ఎకలవ్య ఐ.ఎ.ఎస్ అకాడమీ<br>(విజయవాడ) | మల్లెల శ్రీనాథ్ చౌదరి<br>(రాయపూడి) | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్<br>(విజయవాడ) | గాదె వెంకటప్పయ్య<br>సెక్రటరీ<br>(రాయపూడి) |
| ఎస్.కె. మొయినుద్దీన్<br>అంజుమన్ అధ్యక్షులు<br>(గుంటూరు) | అఫ్జల్ ఖాన్<br>ఇంజనీర్<br>(యు.యస్.ఎ) | కోల్లా వాసు<br>సిస్టమ్స్ ఇంజనీర్<br>(హూస్టన్) | ఆయూబ్ ఖాన్<br>లెక్చరల్,<br>(రాయపూడి) | దస్తగిర్<br>జర్నలిస్ట్<br>(అమరావతి) |
| చందోలు సత్యనారాయణ<br>లోక్‌జన శక్తిపార్టీ అధ్యక్షులు<br>(ఆంధ్రప్రదేశ్) | ఎమ్.ఎస్.ఎన్. మూర్తి<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్<br>అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ | కె. పాండురంగారావు<br>ఎడిటర్<br>ఆంధ్రజనతా, (హైదరాబాద్) | రాము<br>స్పాన్ కమ్యూనికేషన్<br>(హైదరాబాద్) | పి.సలీం ఖాన్<br>సాఫ్ట్‌వేర్ ఇంజనీర్<br>(రాయపూడి) |
| నాగేంద్రరావు<br>రిటైర్ ఇరిగేషన్ ఇంజనీర్<br>(ఉండవల్లి) | రాఘవరావు<br>స్పాన్ కమ్యూనికేషన్<br>(హైదరాబాద్) | ముఫ్తి ఫారూబ్<br>డైరెక్టర్, హజ్ కమిటీ<br>(విజయవాడ) | ఉమామహేశ్వరుడు<br>ఉమా ఎస్టేట్స్<br>(విజయవాడ) | డా॥ విశ్వనాద్<br>చింతలూరు ఆయుర్వేద నిపుణుడు<br>(వైజాగ్) |
| తయ్యబ్ ఖాన్<br>ఐ.టి.ఇంజనీర్<br>(రాయపూడి) | ఎస్.కె. అలీం<br>ముస్లిం లీడర్స్ వాయిస్<br>(విజయవాడ) | ఎస్.కె. బాజి<br>రియల్టర్<br>(రాయపూడి) | గట్టినేని వెంకట్<br>సీనియర్ ఐటీ కన్సల్‌టెంట్<br>(హైదరాబాద్) | బషీర్ అహ్మద్<br>ఐ.యు.ఎమ్.ఎల్ పార్టీ అధ్యక్షుడు<br>(ఆంధ్రప్రదేశ్) |
| ఇల్యాస్ ఎమ్.డి<br>టీచర్<br>(సత్తెనపల్లి) | జి. భాస్కరరావు<br>ఆధ్యాత్మికవేత్త<br>(హైదరాబాద్) | ఇ. గోపాల్<br>ఉద్యోగుల మాజీ అధ్యక్షుడు<br>హిందు దినపత్రిక | ఎమ్.డి. అజహర్<br>రిపోర్టర్<br>(నెల్లూరు) | తేజ<br>రిపోర్టర్<br>(బాపట్ల) |
| ఎస్.కె. షేర్ షా<br>మార్కెటింగ్‌మేనేజర్<br>(దుబాయ్) | నవరాజా<br>రియల్టర్<br>(బెంగుళూరు) | పి.పాండే<br>సుప్రీంకోర్టు న్యాయవాది<br>(న్యూఢిల్లీ) | సల్మాన్ ఎమ్.డి<br>టెక్నాలజీ సేల్స్<br>(జిద్దా) | మధు<br>రిపోర్టర్<br>(అన్నవరం) |
| నర్సీ<br>సాఫ్ట్‌వేర్ మేనేజర్<br>(కాలిఫోర్నియా) | ఖాదర్<br>వైస్ ప్రిన్సిపల్, నిమ్రా కాలేజీ<br>(జూపూడి) | మదన్<br>ఈవెంట్స్<br>(విజయవాడ) | ప్రసాద్<br>డీటీపీ వర్క్స్<br>(విజయవాడ) | ఆళ్వార్ స్వామి<br>సీనియర్ పాత్రికేయులు<br>(కుందేలు) |
| వాహిద్<br>జర్నలిస్ట్<br>(గుంటూరు) | యాసిన్<br>ప్రిన్సిపల్ గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, (విజయవాడ) | డా॥ పూరన్ సింగ్<br>సైంటిస్ట్, సి.సి.ఎమ్.బి.<br>(హైదరాబాద్) | ఎమ్.శ్రీనివాస్<br>రైల్వే<br>(వైజాగ్) | రవీంద్ర బాబు<br>సీనియర్ లాయర్ హైకోర్టు,<br>(హైదరాబాద్) |



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com